క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెద్దాం..

దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో కలిసి పార్టీకి పూర్వవైభవం తెద్దామని హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆమెను ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, జిల్లా నాయకులు అల్లం ప్రదీప్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గంగు కృష్ణమూర్తి, మురళీధర్ రెడ్డి, దామోదర్‌రెడ్డి, కాసాని ధర్మారెడ్డి, యాక సోమయ్య, యాకయ్య ఉన్నారు.

మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్/లింగాలఘణపురం: హనుమకొండ పరిధిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈనెల 8న నిర్వహించనున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ బహిరంగ సభకు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్ పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రం, లింగాలఘణపురం మండల కేంద్రంలో ఆయన వేర్వేరుగా మంగళవారం మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన సాగిస్తున్నారని, ఎన్నికల ముందు చేసిన హామీలను విస్మరించి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు విశ్వాసం లేదని, బీఆర్‌ఎస్, కాంగ్రెస్ దొందూదొందే అన్నారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీలోకి రావడం ఖాయమన్నారు. నాయకులు సంపత్, ఏదునూరి నాగరాజు, బాబు, సతీష్, గణేష్ తదితరులు ఉన్నారు.

కరెన్సీ నోటుపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలి

జనగామ: భారత రాజ్యాంగ నిర్మాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఫొటోను కరెన్సీనోటుపై ముద్రించాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరుశురాం కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీసీ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాగల సంపత్ రెడ్డి పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞాన మాల వేశారు. అనంతరం జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు జన్మదినం పురస్కరించుకొని అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు గిరిమల్ల రాజు, తిప్పారపు విజయ్, ఎస్ కే రాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సుగుణాకర్ రాజు పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగభీమ్ రాజు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద అన్నదానం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, ఎండి సమ్మద్, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో నిజమైన సంతృప్తి

రఘునాథపల్లి: సమాజంలో చేపట్టే సేవా కార్యక్రమాలతో నిజమైన సంతృప్తి లభిస్తుందని జనగామ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు అన్నారు. మంగళవారం తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని రఘునాథపల్లి, ఖిలాషాపూర్‌లో చేపట్టిన అన్నదాన కార్యక్రమాలను సుగుణాకర్‌రాజ్ ప్రారంభించి మాట్లాడారు.

18 మంది బైండోవర్

జనగామ: న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్న 13 మంది పశుమిత్రలను మంగళవారం పోలీసులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బైండోవర్ చేశారు. వేతన పెంపు, ఐటీ కార్డు, యూనిఫాం కోసం పశుమిత్రలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న క్రమంలో పోలీసులు సుమోటోగా కేసు స్వీకరించారు. పీఎస్‌కు తీసుకు వెళ్లి బైండోవర్ చేసిన అనంతరం సొంత బెయిల్‌పై వదలి పెట్టారు. విద్యా రంగ సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి ఐదుగురు ఏబీవీపీ కార్యకర్తలను సైతం బైండోవర్ చేసి, బెయిల్‌పై వదిలేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధితుడి ఫిర్యాదు

గత నెల 30వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఓ పూజారి మంగళవారం జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. యాదగిరిగుట్టకు చెందిన కల్వకొలను సతీష్ రాజు తన ద్విచక్రవాహనంపై వస్తూ, పెంబర్తి వద్ద యూటర్న్ చేసుకునే సమయంలో కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కాలు విరిగి, గాయాల పాలైన పూజారి న్యాయం కోసం పిటిషన్ ఇచ్చారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కొడకండ్ల: మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థులు అరవింద్, నవీన్ రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారు. ఆర్థిక అక్షరాస్య త అంశంపై రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవా రం జిల్లా కేంద్రంలోని ధర్మకంచ పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ప్రతిభను చాటి జనగామ బ్రాంచి నుంచి ప్రథమ బహుమతులు, రూ.10 వేల నగదు ప్రశంసపత్రాల ను అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ సునీత మంజుల తదితరులు అభినందించారు.

జనగామ రూరల్: కలెక్టరేట్‌లో.. అదనపు కలెక్టర్, అధికారులు



జఫర్‌గఢ్‌లో..సీపీఎం నాయకులు



రఘునాథపల్లిలో.. నాయకులు



దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. జనగామ మున్సిపల్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కురుమ సంఘం విజ్ఞప్తి మేరకు, కౌన్సిల్‌లో తీర్మానం చేశారు. - సాక్షి నెట్‌వర్క్



జనగామ: మున్సిపల్‌లో.. నివాళులర్పిస్తున్న కౌన్సిల్ సభ్యులు



లింగాలఘణపురం: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



కొడకండ్లలో..



జనగామ రూరల్: సీపీఎం ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు



జనగామ రూరల్: గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న కృష్ణారెడ్డి



బచ్చన్నపేట: నాగిరెడ్డిపల్లిలో..

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు



అభినందన సమావేశంలో పాల్గొన్న అర్చక సంఘం బాధ్యులు

జనగామ: జిల్లాలో ధూపదీప నైవేద్య అర్చకులకు ప్రభుత్వం నుంచి వచ్చే గౌరవ భృతిని రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచడంపై అర్చక సంఘం సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం స్థానిక బాణాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జిల్లా అధ్యక్షుడు త్రిపురారి మనోహర్ శర్మ అధ్యక్షతన జరిగిన జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ నెల 15వ తేదీన ఉమ్మడి వరంగల్‌లో నిర్వహించ తలపెట్టిన సమావేశం, జిల్లాలో డీడీఎన్ పటిష్టతపై చర్చించారు. ఈమేరకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ రమణాచారి జిల్లా డీడీఎన్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ సలహాదారులు కృష్ణమాచార్య సిద్ధాంతి, రాష్ట్ర డీడీఎన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్రిప్రోలు దక్షిణామూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు మఠం చంద్రీశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లంబట్ల కరుణాకర్, గంగు ఆంజనేయ శర్మగారు, ఎల్లంబట్ల ప్రసాద్, పాగాల సాయి పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

జనగామ: జనగామ మండలం ఓబుల్ కేశ్వాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద మల్లేష్ యాదవ్ కుటుంబానికి తెలంగాణ యాదవ సంక్షేమ సంఘం (టీవైఎస్‌ఎస్) ఆధ్వర్యాన నాయకులు మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోయిన మల్లేష్, వ్యవసాయ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించారు. నాలుగు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన ఓ సంఘటనలో మల్లేష్ మతిస్థిమితం కోల్పోగా, భార్య, అత్తమ్మ ఆయనను కంటికి రెప్పలా చూసుకుంటున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో తమవంతుగా ఆదుకోవడం జరిగిందని, దాతలు ముందుకు రావాలన్నారు. నాయకులు సాదం బాల్ రాజ్ యాదవ్, గంగుల మధు యాదవ్, బీనవేని మల్లేష్ యాదవ్,వల్లాల నాగరాజ్ యాదవ్, ఎం.పరశురాం యాదవ్, బొచ్చు కేశవులు, ఎం.రాములు పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో పద్మపురాణ ప్రవచనాలు

జనగామ: పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో మంగళవారం పద్మ పురాణ ప్రవచనాలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మ భక్తులకు ప్రవచనాలు వినిపించారు. భక్తులు పాల్గొన్నారు.



ప్రవచనాలు వినిపిస్తున్న మహేశ్వర శర్మ

ఘనంగా మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు



పాలకుర్తి: మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకల్లో ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు, ప్రజాప్రతినిధులు



కొడకండ్ల: కేక్‌కట్ చేస్తున్న కేవీఆర్

పాలకుర్తి/పాలకుర్తి టౌన్/కొడకండ్ల/చిల్పూరు: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలు ఆలయాల్లో పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉషా దయాకర్‌రావు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: పూజ చేయిస్తున్న చైర్మన్ శ్రీధర్‌రావు



పాలకుర్తి టౌన్: అన్నదానం కార్యక్రమం..

సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వినతి

లింగాలఘణపురం: గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ఈ నెల 6 నుంచి సమ్మె చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘ జేఏసీ ప్రధాన కార్యదర్శి యాకుబ్, పంచాయితీ సిబ్బంది రంగు రాజయ్య, పాండురంగం, మల్లేశం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె నోటీసు

రఘునాథపల్లి: గ్రామ పంచాయతీలో పని చేస్తున్న మండలంలోని మల్టీపర్పస్ వర్కర్లు హక్కుల సాధనలో భాగంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ వెంకటేశ్వర్లుకు మంగళవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు ఉమ్మగోని రాజేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుస్సారి సత్యనారాయణ, రాపోలు రాజ్‌కుమార్, హుస్సేన్, భాస్కర్, యూసుఫ్, మోహన్, లాల్‌సింగ్, రమేష్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే బీజేపీ లక్ష్యం

దేవరుప్పుల: దేశసమగ్రత కాపాడే దిశలో ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పెద్దగోని సోమయ్య, లేగ రాంమోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో పీఎం మోదీ పాలన తొమ్మిదేళ్ల సుపరిపాలన పూర్తయిన నేపథ్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు నవీన్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. రాజకీయాలకతీతంగా క్షేత్రస్థాయి ప్రజానీకానికి సంక్షేమ ఫలాలు, ప్రతి పల్లె అభివృద్ధికి విరివిగా నిధులు అందిస్తున్న ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికారప్రతినిధి చింత సజన్, సత్యనారాయణ, కరుణాకర్, మడికొండ మహేష్, పన్నీరు సదానందం, బసవ భాస్కర్, పాలడుగు ఉప్పలయ్యపాల్గొన్నారు.



మాట్లాడుతున్న సోమయ్య

'బండి'తో తెలంగాణలో బీజేపీ ఓ శక్తిగా ఎదిగింది

జనగామ: తెలంగాణలో బండి సంజయ్ పార్టీని సంఘటితం చేస్తూ బలమైన శక్తిగా మార్చేందుకు ఆయన కృషి చేశాడని జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ శ్రేణుల్లో బండి సంజయ్ నూతనోత్సాహం నింపుతూ, ముందుకు నడిపించారన్నారు. పార్టీని అత్యు న్నత స్థానంలోనిడబెట్టడంలో ఆయన పాత్ర అభినందనీయమన్నారు. కాగా, నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా గంగాపురం కిషన్‌రెడ్డిని నియమించడంపై కేంద్రనాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న దశమంతరెడ్డి

సమాజ అభివృద్ధిలో విద్యాభివృద్ధి కీలకం

దేవరుప్పుల: మానవ సమాజ అభివృద్ధిలో విద్యాభివృద్ధి కీలకమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. మంగళవారం పెద్దమడూరు హైస్కూల్‌లో మంత్రి దయాకర్‌రావు జన్మదినం పురస్కరించుకొని పదో తరగతి తొలి బ్యాచ్ పూర్వ విద్యార్థి, బీఆర్‌ఎస్ యువజన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ సహకారంతో ఎర్రబెల్లి కేక్ కటింగ్, 200 మంది విద్యార్థులకు షూలు, ఆశ వర్కర్లు, కోలాట మహిళలకు చీరెలు, యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీతోపాటు అన్నదాన కార్యక్రమం చేపట్టగా ఆమె పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్ , హెచ్‌ఎం సుచిత్ర,టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, పల్ల సుందర్ రాంరెడ్డి, పెద్దారెడ్డి, ఎంపీటీసీ గిరి, ఉప సర్పంచ్ వెంకటేష్ , మార్కెట్,దేవస్థాన డైరెక్టర్లు నారెడ్డి సంధ్య సంజీవరెడ్డి, తీగల సత్తయ్య, కోతి పద్మ ప్రవీణ్, వంగ అర్జున్ పాల్గొన్నారు.



షూ పంపిణీ చేస్తున్న ఉషాదయాకర్‌రావు

సంక్షిప్తంగా

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

జనగామ: రైల్వే స్టేషన్ నుంచి నెహ్రూపార్కు వరకు ఫుట్‌పాత్‌పై రోడ్డును ఆక్రమించి వ్యాపారం చేస్తున్న వాటిని మంగళవారం తొలగించారు.

పల్లెప్రగతి పనుల పరిశీలన

బచ్చన్నపేట: మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీఓ రఘురామకృష్ణ మంగళవారం పర్యటించి పల్లె ప్రగతి పనులను పరిశీలించారు.

ఆరోగ్యంపై అవగాహన తప్పనిసరి

బచ్చన్నపేట: అసంఘటిత కార్మికులు తమ ఆరోగ్యంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్, ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కొన్నెలో మంగళవారం ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయగా వారు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు.

అంగన్‌వాడీ పిల్లలకు డ్రెస్‌ల అందజేత

బచ్చన్నపేట: రామచంద్రాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకునే పిల్లలకు అదే గ్రామానికి చెందిన బొందుగుల శేఖర్‌రెడ్డి మనుమడు ధృతిక్‌రెడ్డి డ్రెస్‌లను పంపించగా అంగన్‌వాడీ టీచర్ పెరుమాళ్ల సునీత అందించారు.

వానలు కురవాలని పూజలు

చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని బండలగట్టు శివగంగేశ్వరి ఆలయంలో వానలు కురవాలని భక్తులు శివలింగానికి మంగళవారం జలాభిషేకం చేశారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థుల ఎంపిక

బచ్చన్నపేట: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న బండనాగారం గ్రామానికి చెందిన బూసరాజు ప్రియ బాసరలోని ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కర్ల కృష్ణవేణి మంగళవారం తెలిపారు.

కూనూర్ విద్యార్థి..

జఫర్‌గఢ్: కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కస్తూరి యోగి బాసరలోని ట్రిబుల్ ఐటీకి ఎంపికై నట్లు హెచ్‌ఎం ఎండి పర్వేజ్ తెలిపారు.

తండా రోడ్ల పరిశీలన

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట క్రాస్ నుంచి గార్లగడ్డతండా వరకు రోడ్లను మంగళవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

'పొన్నాల'కు తప్పుడు సమాచారం

బచ్చన్నపేట: టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్యకు కాంగ్రెస్ మండల నాయకులు తప్పుడు సమాచారాన్ని ఇస్తున్నారని పోచన్నపేటకు చెందిన నల్ల అశోక్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నాన్న రిటైర్డ్ ఎంపీడీఓ నల్ల రామకృష్ణయ్యను కొందరు పనికట్టుకొని హత్య చేయించారని చెప్పారు. ఆ సమయంలో పొన్నాల లక్ష్మయ్య ఫోన్‌లో ఓదార్చి తమ కుటుంబానికి న్యాయం చేయడంలో అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాగా, ఇటీవల హత్యలో సూత్రధారుడు గట్టు మల్లేశంను పోలీసులు అరెస్టు చేయడంతో పొన్నాలను తమ ఇంటికి రాకుండా కాంగ్రెస్ నాయకులు తప్పుడు సమాచారం ఇచ్చి అడ్డుకుంటున్నారని అన్నారు.

చెక్కు అందజేత

తరిగొప్పుల: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న గ్రామానికి చెందిన సుంకరి రాజుకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.25వేల చెక్కును నాగపూరి కిరణ్‌కుమార్‌గౌడ్ అందజేశారు.

అసత్య ఆరోపణలు సరికాదు

బచ్చన్నపేట: తమ్మడపల్లిలో తాతల, తండ్రుల నుంచి అనుభవిస్తున్న వ్యవసాయ భూమిపై కొందరు అసత్య ఆరోపణలు చేయడం సరికాదని గ్రామానికి చెందిన మ్యాకల రాజు, మహేష్ అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గ్రామంలోని 340, 342 సర్వే నంబర్లలో మా తాత మ్యాకల చంద్రయ్య, అలాగే గ్రామ వాసి బొడిగం వెంకట్‌రెడ్డి 1980లో రామగళ్ల యాదయ్య వద్ద 5-16 ఎకరాల భూమిని చెరి సగం కొనుగోలు చేశారని చెప్పారు. అప్పటి నుంచి వారసులమే భూమిని సేద్యం చేసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పనిగట్టుకొని అది ప్రభుత్వ భూమి అని పేదల సంక్షేమార్థం ఇవ్వాలని ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

బ్యాంకు ఎదుట బారులు

బచ్చన్నపేట: మండలకేంద్రంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ఖాతాదారులు మంగళవారం బారులుదీరారు. ఇటీవల రైతుబంధు, ధాన్యం విక్రయించిన డబ్బులు ఖాతాల్లో జమకావడంతో పంటసాగు కోసం నగదు ఉపసంహరణ చేసుకునేందుకు బ్యాంక్‌కు వచ్చారు.

అల్లూరికి ఘననివాళి

దేవరుప్పుల: భారతదేశ స్వాతంత్ర్యోద్యమంలో కీలక పాత్రపోషించిన మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని జనగామ-సూర్యాపేట రహదారి సింగరాజుపల్లి చౌరస్తాలో స్మారక విగ్రహానికి సీపీఎం, బీఆర్‌ఎస్ నాయకులు వేర్వేరుగా ఘననివాళులర్పించారు.

గుడుంబా విక్రయదారుడిపై కేసు నమోదు

తరిగొప్పుల: ప్రభుత్వ నిషేధిత గుడుంబాను సరఫరా చేస్తూ పట్టుబడిన జాటోత్ రాములు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు.

8న మహా అన్నదానం

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి జన్మదినం సందర్భంగా ఈనెల 8న డివిజన్ కేంద్రంలో మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా మంగళవారం తెలిపారు.

సంస్థ సేవలను రైతులు వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: అగ్రిక్యాపిటియ సంస్థ అందజేస్తున్న సేవలను రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు కోరారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అగ్రిక్యాపిటియ సంస్థ బ్రాంచ్‌ను రాజు మంగళవారం ప్రారంభించారు.


బంగారు నేత్రం బహూకరణ

పాలకుర్తిటౌన్: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీ నరసింహాస్వామి ఆలయంలోని ఆంజనేయ స్వామికి తొర్రూరు మండల కేంద్రానికి చెందిన తుమ్మనపల్లి ఏకాంతాచారి, భాగ్యమ్మ దంపతులు రూ.33 వేల విలువ చేసే 5.250 మిల్లీ గ్రాముల బంగారు నేత్రాన్ని విరాళంగా అందించారు.

కాంగ్రెస్‌ను విమర్శించే హక్కు కడియంకు లేదు

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి లేదని ఆల్‌ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) నాయకుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ అన్నారు. డివిజన్ కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఘన్‌పూర్ నియోజకవర్గంలో మీరు చేసిందేమి లేదన్నారు. బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, ధర్మసాగర్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, సదయ్యగౌడ్, దేవదాసు, రాజయ్య పాల్గొన్నారు.

కాల్వల నిర్మాణం పూర్తి చేయాలి



రఘునాథపల్లి: పంటలకు గోదావరి నీళ్లందించే కాల్వల నిర్మాణాల్లో జాప్యం వీడి వెంటనే పూర్తి చేయాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ (ఏఐపీసీ) సభ్యుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బొమ్మకూరు రిజర్వాయర్ గుండా మండలంలోని మంగళిబండ తండా, పొట్టిగుబ్బటితండా, ఆంధ్రతండా పంటలకు గోదావరి జలాలు వచ్చే కాలువల నిర్మాణం పదేళ్లుగా అసంపూర్తిగాఉండటం పట్ల మంగళవారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు.

కూలీలపై తేనెటీగల దాడి

లింగాలఘణపురం: మండలంలోని క్లాంలో మంగళవారం ఆరుగురి కూలీలపై తేనెటీగలు దాడి చేసి గాయపరిచాయి. క్షతగాత్రులను జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దుప్పిని రక్షించిన అటవీశాఖ అధికారులు

జనగామ రూరల్: మండలంలోని పెద్దరాంచర్ల గ్రామంలో నల్ల కరుణాకర్‌రెడ్డి వ్యవసాయ బావిలో చుక్కల దుప్పి మంగళవారం ప్రమాదవశాత్తు పడింది. గ్రామస్తుల సమాచారం మేరకు అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకుని దుప్పిని బావిలో నుంచి బయటకు తీసి రక్షించారు.

అభివృద్ధి పట్టని ప్రతిపక్షాలు



నర్మెట: కేంద్రం అవలంబిస్తున్న విధానాలతోనే రాష్ట్రం అభివృద్ధిలో వెనక బాటుతనానికి గురవుతుందని ఎమెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండలకేంద్రంతోపాటు మల్కపేట, ఆగాపేట, గండిరామారంలలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించిన ఆయన మాట్లాడారు. గత ఏడు దశాబ్దాల్లో జరగని అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం చేసి నిరూపించిందన్నారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగా రావు, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, రజితారవి, ముప్పిడి లక్ష్మీ ప్రతాప్, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, చింతకింది సురేష్, ఎంపీటీసీ చైతన్య, సుధాకర్, రవి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కొడకండ్ల: పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, కొడకండ్ల శాఖ అధ్యక్షుడు సంకెపల్లి విఠల్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఎస్టీఓ, తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేసి వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్ డబ్బులు చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న డీఆర్, పెండింగ్ బిల్లులు తదితర డిమాండ్లు చేశారు. నర్సింహారెడ్డి, విజయ్‌రెడ్డి, లక్ష్మయ్య, ఉపేందర్ ఉన్నారు.